GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 14-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మర్రిగూడ ఎంపిడివో రాజకీయం..!?

- ఉపాధిలో కుటుంబ కుంపటి పెట్టిన పివో..
- రాజకీయంగా మారిన కరువు పని.. పావులా కదులుతున్న ఈసి..
- పోలీస్ స్టేషన్ పరిధికి వెళ్తున్న ఉపాధి కుటుంబ పంచాయతీ..
- ఎవరికి వారే పరువు తీసుకుంటున్న దుస్థితి..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ ఉపాధి హామీకీ ఎవరైనా చేతబడి చేశారా.. లేదా చేజేతులా అధికారులే ఆగం చేస్తున్నారా అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది..!? చిల్లర పంచాయతీలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడంపై అనేక విమర్శలు వినపడుతున్నాయి..!? అవినీతి సొమ్ము పంపిణిలో వాటాలు..హెచ్చు తగ్గులు ఉన్నాయా.. లేక వాటాలు పంచడంలో ఇబ్బంది ఉందా అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది..!? గతంలో మర్రిగూడ ఉపాధి హామీ పనులు జిల్లాను శాసించే విధంగా ఉండేది.. కానీ ఇప్పుడున్న ఎంపిడివో నిర్లక్ష్యమా..లేక ఇంచార్జ్ ఏపివో పుణ్యమా తెలియదు కానీ, వ్యవస్థ మొత్తం చిల్లరకు మించి పోయిందంటున్నారు స్థానికులు.. ఈ అంటే పోలీస్ స్టేషన్, ఆ అంటే పోలీస్ స్టేషన్ ఇదేనా ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే క్రమ శిక్షణ..!? ఎవరికీ వారే తోపులమని విర్రవీగుతూ, ఉపాధిని ఊపిరి లేకుండా చేస్తున్నారు సిబ్బంది..!? క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సైతం వర్గాలుగా మారి రాజకియం చెయ్యటం సిగ్గు చేటంటున్నారు మండల

మిగతా 2లో

# వేటగాళ్ల ఉచ్చులో బలైపోతున్న జాతీయ పక్షులు..

- అడవి జంతువుల మాంసమే టార్గెట్ గా షికారీగాళ్లు..
- రాత్రిపూట లైట్లతో హంటింగ్... కరెంట్ శాకులతో అడవి పందులు ఖతం..
- ఫారెస్ట్ అధికారుల నిఘా కరువు.. వందల కొద్ది అటవీ జీవుల హతం..!?

2లో



# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. పలు గ్రామాల్లో రూ. 75 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆదివారం మల్కీజుగుడలో సిసి రోడ్లు, యూత్ బిల్డింగ్, నందివనపర్తిలో సిసి రోడ్లు, ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో పూజలు, ధర్మన్నగూడలో యుజిడీలు, బీసీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నందివనపర్తిలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సంగెం సత్తయ్య విగ్రహావిష్కరణను మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.



విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు.

# 'మైన్ టు మార్వెల్' వజ్రాల ప్రదర్శన ఆవిష్కరించిన తనిష్క్-డి బీర్స్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** టాటా గ్రూప్ కు చెందిన భారతదేశ అతిపెద్ద ఆభరణ బ్రాండ్ తనిష్క్, ప్రపంచంలోని ప్రముఖ వజ్రాల సంస్థ డి బీర్స్ కలిసి హైదరాబాద్‌లో ఒక ఆకర్షణీయ సాయంత్రాన్ని ఏర్పాటు చేశాయని తనిష్క్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పేల్కి చెరింగ్ తెలిపారు. ఆదివారం డి బీర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ప్రతిహారితో కలసి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 5 లక్షల కుటుంబాలు తనిష్క్‌తో జీవనంలోని సంతోష క్షణాలను పంచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రజలు తనిష్క్‌ను ఎల్లప్పుడూ ఆప్యాయంగా ఆదరించి, దీర్ఘకాల బంధాన్ని ఏర్పరిచారన్నారు. వేసవి వివాహ సీజన్‌ను స్వాగతిస్తూ, తనిష్క్ అరుదైన, అమూల్యమైన సహజ వజ్రాలతో తయారైన అందమైన ఆభరణాలను ప్రదర్శించిందన్నారు.

# మర్రిగూడ ఎంపిడివో రాజకీయం..!?

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు..!? పొద్దు మొత్తం పంచాయతీలకే సరిపోతే, ఇక ఉపాధి హామీ పనులు ఎలా చేపిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.. కూలీలకు కనీస సౌకర్యాలు చూపించే దమ్ము లేదు కానీ, పంచాయతీలకు మాత్రం కాలు దువ్వుతున్నారు ఏమైనా ఉందా మీకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..!? మర్రిగూడలో జరిగే ఉపాధి హామీ పనులన్నీ, ఎంపిడిఓ కనుసైగల్లోనే నడుస్తున్నాయని అందరికి తెలిసిన విధితమే.. తానా అంటే తందానా అంటూ ఇంచార్జ్ ఏపివో వారికి వత్తాసంటూ గట్టి ప్రచారం..!? ఇంతకీ మండలంలో ఉపాధి సిబ్బందికి ఎవడైనా చేతబడి చేశారా..!? లేక మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నారా అనేది అర్థం కాని పరిస్థితి అంటున్నారు మండల ప్రజలు..!? వర్గాలుగా మారి అధికారులు, సిబ్బంది ప్రజలకు ఒరగబెట్టేది ఏంటని ప్రశ్నిస్తున్నారు నిపుణులు..!? మండలంలో ఉన్న రాజకీయం మొత్తం, ఉపాధి సిబ్బంది రాజకీయానికి ఏమాత్రం సరిపోదంటున్నారు చాలా మంది..!? ఉపాధి హామీలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా అంగడి సరుకు చేసిన గనులు ఎవ్వరిని, దిగజారి పనులు అధికారులకు సెట్ కాదని హితోపదేశం చేస్తున్నారు స్థానిక నాయకులు!? జరగని పనులకు బిల్లులు ఇవ్వడం, వర్క్ చేంజ్ చెయ్యటం, ఫీల్డ్ విజిట్ చెయ్యక పోవటం, ఒకరిపై ఒకరు బాణాలు సంధించుకోవటం నేడు మర్రిగూడ ఉపాధి హామీ పనులలో పిల్లల పరాశకంగా మారింది..!? మొన్న జరిగిన సామాజిక తనిఖీ సిబ్బంది పని తీరుపై దుమ్మెత్తి పోసిన సంగతి అందరికి తెలిసినదే..!? కొంతమంది బుడుబుంకల వారిని పట్టుకొని ప్రజలను ఇబ్బంది పెడితే, తస్మాత్ జాగ్రత్తని హెచ్చరిస్తున్నారు ప్రజా సంఘాల నాయకులు.. ఒక ప్రభుత్వ అధికారినని మరిచిపోయి గలీజ్ కూతలకు తెగబడిన వారికి తప్పక ప్రతిఫలం చూపిస్తామని అంటున్నారు.. ఇక్కడ ఉన్న ఉపాధి సిబ్బందితో పాటు స్థానిక ఎంపిడివోను బదిలీ చేస్తే తప్ప ఉపాధి ఊపిరి పోసుకోదని నాయకులు సూచిస్తున్నారు..

# వేటగాళ్ల ఉచ్చులో బలైపోతున్న జాతీయ పక్షులు..

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** కుక్కల దాడిలో ఇప్పటికే జింకలు మృత్యువాత పడిన సంఘటనలు నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలంలో చాలా మార్లు చోటు చేసుకుంది.. ఇవే కాకుండా కరెంట్ షాకులతో అడవి పందుల వేట తరచూ జరుగుతూనే ఉన్నాయి.. అడవి జంతువుల మాంసానికి మార్కెట్ లో డిమాండ్ ఎక్కువ కావడంతో, వేటగాళ్లకు డిమాండ్ పెరిగిందనే చెప్పుకోవాలి.. మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామాల పంట పొలాలలో హైపవర్ కరెంట్ వైర్లకు కొండ్లు తగిలించి, బైండింగ్ వైరుతో పొలాల చుట్టూ కనపడకుండా వైరుతో అల్లి, మూగ జీవాల ఉసురు తీస్తున్నారు.. ఈ కారణంతో ఎన్నో సార్లు సబ్ స్టేషన్ ల నందు ట్రిప్ కావడంతో, కరెంట్ పోయిన సందర్భాలు చాలా ఉన్నాయని మండల ప్రజలు అనుకుంటున్నారు.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి చిన్న అడవి జంతువును సైతం వేటగాళ్లు వదలటం లేదని స్థానికులు అనుకుంటున్నారు.. బాంబులు పెట్టి అడవి జంతువుల దవడలు పగిలి చనిపోయే, వేషాలు వేటగాళ్లు వేస్తున్నారని, చనిపోయిన తరువాత వాటి చర్మాన్ని వలిచి సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు.. మండల పరిధిలోని ఓ నిర్మానుష ప్రదేశం లో ఈకలు పీకి ఉన్న నెమలి కన్నులు మనసును కలిచి వేస్తుంది.. కనికరం లేని కఠిన హృదయులైన కసాయి వేటగాళ్లు, నెమలిని వేటాడి చంపి, ఈకలు పీకి కాల్చుకు తిన్నారని, హృదయం లేని ఆ మనుషుల మనసును చూస్తే కన్నీరు వస్తుంది.. అందంగా కురులు విప్పుకొని నాట్యం ఆడే ఆ నెమలి, కన్నులకు హాయిగా, మనసుకు ఆనందంగా కనపడుతుంది. కానీ వారికి ఆ నెమలి మాంసపు ముద్దలా కనపడి కూరాడి కుండలో కొసుగా మారిందన్న అంశం మనసును కలచివేస్తుంది.. ఈ దృశ్యం ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యానికి నిలుటద్దంలా కనపడుతుంది.. కన్నులు తెరిచి ఉన్న ఆ నెమలి ఈకలు చూపరులను బాధపడే పరిస్థితి తెచ్చింది.. అటవీ అధికారుల పర్యవేక్షణ లోపమే ఈ మూగ జీవాల హత్యకు..! నిదర్శనం అంటున్నారు మర్రిగూడ మండల వాసులు...పూర్తి వివరాలు మరో క్రైమ్ మిర్రర్ సంచిక ద్వారా మీ ముందుకు...నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది...




## మానవత్వానికి మారు పేరు - ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేసిన విజయ్ కుమార్

**గండిపేట్: (క్రైమ్ మిర్రర్) :**రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని మార్కండేయ నగర్ నివాసి బాత్కు విజయ్ కుమార్, తన తండ్రి గారి జ్ఞాపకార్థంగా బాబుల్ రెడ్డి నగర్‌లో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి దాహాన్ని తీరుస్తూ, దినసరి కష్టజీవులకు ఉపశమనం కలిగించేలా ఈ శ్రేయస్సు కార్యక్రమం ప్రేరణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, "మా నాన్నగారి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే మంచి పని చేయాలనే ఉద్దేశంతోనే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాను. బాబుల్ రెడ్డి నగర్‌లోని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటారని ఆశిస్తున్నాను" అని తెలిపారు. ఈ చలివేంద్రంలో రోజంతా తాగునీరు అందుబాటులో ఉంచాలని ఏర్పాటు చేసిన వాలంటీర్లు చూస్తున్నారు. నాణ్యమైన ఫ్రిడ్జ్, శుభ్రతతో కూడిన నీటితో ఈ చలివేంద్రం ప్రజల ఆకర్షణగా మారింది. స్థానికులు ఈ కార్యక్రమాన్ని మెచ్చుతూ, విజయ్ కుమార్‌ను అభినందించారు. "ఇలాంటి చిన్న కానీ విలువైన సేవలు సమాజంలో మానవత్వాన్ని ప్రదర్శిస్తాయి," స్థానికులు పేర్కొన్నారు. మరోవైపు, యువత కూడా ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని తమ వంతు సేవ చేయాలనే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు.

# స్వర్గీయ శ్రీ పాద రావు 26వ వర్ధంతి

### నివాళులర్పించిన గ్రామశాఖ అధ్యక్షులు చల్లరమేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు స్వర్గీయ శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చల్లరమేష్ రెడ్డి గారు జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, నాగుల బాపురెడ్డి కారోబార్ వంగర రాజమౌళి, రాజయ్య బానక్క గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేటు ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటాం

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** ప్రైవేటు ఉద్యోగ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం కోసం గత 15 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ 2025 డైరీని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు, ప్రైవేటు టీచర్లు, ఐటి లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, మీకు ఏ చిన్న సమస్య ఎదురైన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, సంఘం ఐటి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్ గుప్తా, మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రైవేట్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి వై రమేష్, మున్సిపల్ కార్మికుల విభాగం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుష్ప మన్యం, నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంతరావు, అంబాల మహేష్ కుమార్ గౌడ్, విఠల్ ముదిరాజ్, లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, ఆనందరావు, అంజలి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల15న మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ

క్రైమ్ మిర్రర్): ఎల్బీనగర్ ప్రతినిధి : కటకం నర్సింగ్ రావు ఈనెల 15న మంగళవారం నాడు జరిగే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ మహాసభ విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అన్నారు 15న సాయంత్రం 4-00 గం.లకు హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభకు బి.సి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు పిలుపునిచ్చారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



చేవెళ్ల ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్): ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చెవిలో మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో బ్రహ్మకుమారిస్ టీచర్స్ కాలనీ నవ చైతన్య స్కూల్ వెనుక ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయ సహకారంతో ఆక్యుపేషన్ మాగ్నెటిక్, వైబ్రేషన్ తెరపి, సుజోక్ థెరపీ ఆరోగ్య శిబిరాన్ని చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ కేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నేటి నుంచి 17వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సాయంత్రం నాలుగు నుంచి 8:00 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చలానా రాసేందుకు ఆపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి నడుపుతున్న వ్యక్తి మృతి

బాలానగర్, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్): ట్రాఫిక్ పోలీసులు చాలానా రాసేందుకు ఆపుతున్న ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తి తప్పించుకునే క్రమంలో అద్భుతప్పి కింద పడడంతో పక్కనుండి వెళ్తున్న బస్సు తల పైన నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో జోషి బాబు వయస్సు 35 సంవత్సరాలు, రోడమేస్త్రీ నగర్, షాపూర్ నగర్ లో కార్పెంటర్ గా పనిచేస్తున్నాడు. పంజాగుట్టకు బైక్ మీద వెళుతుండగా ఐడిపిఎల్ టౌన్ షిప్ మెయిన్ గేట్ బాలానగర్ దగ్గరకు చేరుకున్నప్పుడు ట్రాఫిక్ పోలీసులు బైక్ ను తనిఖీ చేయడానికి ఆపారు. జోషిబాబు తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో మెదక్ డిపోలోని ఒక ఆర్టీసి బస్సు వెనుక టైర్ తలపై ఎక్కి ప్రమాదవశాత్తు మరో బైక్ ను ఢీకొట్టి రోడ్డుపై పడిపోయాడు. అతను అక్కడికక్కడే మరణించాడు. అతని సోదరుడు నాగ ఫనీంద్ర బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ కాస్టబుల్ (గోపా పిసి) పై ఐపిసి సెక్షన్ 304 ఎ కేసు నమోదు చేసామని తెలిపారు.

# సందడిగా పంజాబీ సాంస్కృతిక మహోత్సవం

**- ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రదర్శనలు**



శేరిలింగంపల్లి,(క్రైమ్ మిర్రర్): స్వరం సందడి చేసింది. నృత్యం నయనానందం కలిగించింది. హాస్యం నవ్వులతో హోరెత్తించింది. అయితే, గానం గుండెలను, నాట్యం నయనాలను, హాస్యం హృదయాలను తాకిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ మేళవింపు ప్రేక్షకులకు మధుర క్షణాలను మిగిల్చింది. ఈ అపూర్వ సమ్మేళనం తెలంగాణ పంజాబీ సభ నిర్వహించిన బైశాఖి మేళాలో సాక్షాత్కరించింది. ఈ ఈవెంట్ నోవోటెల్ హెచ్ఐసీసీ వేదికగా జరిగింది. తెలంగాణ పంజాబీ సభ, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన ఈ ఈవెంట్‌కు హాస్పిటాలిటీ భాగస్వామిగా నోవోటెల్ వ్యవహరించింది. ఈ సాంస్కృతిక మహోత్సవంలో ప్రముఖ పంజాబీ గాయకుడు గుర్దాస్ మాన్ తన సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను పరవశింపజేశారు. ఆయన గాత్రం, భావోద్వేగ భరితమైన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. చండీగఢ్ కు చెందిన శశి ధీమాన్ హాస్య ప్రదర్శన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. పాటియాలకు చెందిన నృత్య బృందం ప్రదర్శన ప్రేక్షకులతో కూడా నృత్యం చేయించింది. భంగ్రా, గిద్దా నృత్యాలతో వేదికకు ఉత్సాహాన్ని నింపారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ ప్రదర్శనలు పంజాబీ సంస్కృతిని నగరానికి తీసుకొచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సందర్భంగా తెలంగాణ పంజాబీ సభ అధ్యక్షుడు రవీందర్ సింగ్ సర్ణా మాట్లాడుతూ ఎంతో పేరుగాంచిన దలెర్ మెహంది, జస్బీర్ జస్సీ, హార్డ్ కౌర్, హన్స్ రాజ్ హన్స్, సుగంధ మిశ్రా, మీట్ బ్రదర్స్, సతీందర్ సర్తాజ్ తదితరాలకు ఆతిథ్యం ఇచ్చామన్నారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా సమాజ సంక్షేమానికి కూడా కట్టుబడి ఉన్నామన్నారు. విపత్తుల సమయంలో సహాయపడటం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం తదితర ఉన్నాయన్నారు. మహిళా విభాగం పుల్కరి ద్వారా మహిళా సాధికారతకు తోడ్పడుతున్నామని తెలిపారు. చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఈవెంట్‌కు హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల పంజాబీలు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వంశీరామ్ బిల్డర్స్ ఎండీ బీ సుబ్బా రెడ్డి, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్, నీరూస్ చైర్మన్ అవినీష్ కుమార్, ఐఏఎస్ అధికారి అర్విందర్ సింగ్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ ఎన్ ప్రకాష్ రెడ్డి, మాజీ డీజీపీ తేజ్‌దీప్ కౌర్ మీనన్, సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్ సునీల్ గాను, జీఓసీ టీఎస్ఏ సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, తెలంగాణ పంజాబీ సభ మేనేజింగ్ కమిటీ సభ్యుడు గురుచరణ్ సింగ్ బగ్గా, సీఐఎస్ఎఫ్ డీఐజీ ఎస్కే మోహంక, నిమ్స్ న్యూరోసర్జరీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# 1995 1996 విద్యార్థుల ఆత్మీయ కలయిక

**30 ఏండ్ల తరువాత వేడుకలు**



మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్): గండిపేట్ మండలం పరిధిలోని వ్యవసాయ క్షేత్రంలో డ్యు డ్రాప్ పార్టీ ఫామ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది, వారంతా పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తరువాత ఒకే వేదిక మీదకు ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు 90 కలుసుకొని గురువులను పాదాభివందనం చేసుకొని పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు అనురాగాలతో పలకరించుకున్నారు, బండ్లగూడ జాగిర్ శ్రీ సరస్వతి విద్యాపీఠంము పాఠశాలలో 1995 -1996 సంవత్సరం బ్యాక్ చెందిన 10వ తరగతి పూర్తి చేసి విద్యార్థులు బయటకు వెళ్లారు, 30 ఏళ్ల తరువాత వారు ఒకే వేదిక మీదకు కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్నారు, గత రెండు రోజులుగా శ్రమించి అందరి పూర్వా విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు, విద్య బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం పాదాభివందనం చేశారు, ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, ఒకరినొకరు కలుసుకొని ఆ రోజులలో అట్ల ఉండే, ఈ రోజు ఇట్లా అయ్యా అనుకొని ఆశ్చర్యపోయే విధంగా అందరిని కూడా ఒకసారి గా చిన్ననాటి జ్ఞాపకాలు యాది చేసుకొని కుటుంబ వివరాలు ఉద్యోగ ఉపాధి కుటుంబ యోగక్షేమాలు, తెలుసుకున్నారు, వారంతా రోజంతా సరదాగా గడిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రామచంద్రారావు, తిరువెంగళం, గొడుగు సత్యనారాయణ, సుధా స్రవంతి విద్యార్థులు, రవి కాంత్ రెడ్డి, మేకల రవి, మల్లికార్జున రెడ్డి, అడికె ప్రవీణ్ , మల్లారెడ్డి, చంద్రిక, వసంత, శిరీష, కొత్త శ్రీకాంత్ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు,

## అధ్యక్షులు గా శ్రీ కాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గా గిరిబాబు ల నియామకం

కూకట్ పల్లి,(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గౌనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహరించారు.

# రేవంత్ రెడ్డి సీఎం కావడం వలన రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదు

- తెలంగాణకు శ్రీరామరక్ష కెసిఆర్
- కాంగ్రెస్ కు అధికారం ఇచ్చి బాధపడుతున్న తెలంగాణ ప్రజలు: బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంవల్ల ఆయనకు తప్ప రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం లేదని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆదివారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి లక్ష్మీ సాయి గార్డెన్ ఏర్పాటు చేసిన చలో వరంగల్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గ్రేటర్ హైదరాబాద్ లో నివసించే ప్రజలు నమ్మలేదని అందుకే గ్రేటర్లో అన్ని సీట్లు బి ఆర్ఎస్ గెలిచిందన్నార. కెసిఆర్ తెలంగాణ ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి పేద ప్రజల బతుకులలో వెలుగులు నింపిన ఘనత కెసిఆర్ దే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతులకు పదివేల రూపాయలు రైతుబంధు ఇస్తుంటే తాము 15వేల రూపాయలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మితో తులం బంగారం ఇస్తామని, మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని అమలు కాను హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖం చాటేసారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలపై కెసిఆర్ కున్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని గుర్తు చేశారు.ఒక్కసారి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చి తప్పు చేశారని మరోసారి ఓటు వేస్తే మోసపోతారని తెలిపారు. రాబోయే ఏ ఎన్నికలైనా బి ఆర్ఎస్ పార్టీని గుర్తుంచుకొని ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బి ఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను మల్కాజ్గిరి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ కు ఘన



స్వాగతం పలికిన మల్కాజ్గిరి టిఆర్ఎస్ శ్రేణులు చలో వరంగల్ రజతోత్సవ సన్నాక సమావేశానికి ఆదివారం మల్కాజ్గిరి కి విచ్చేసిన బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మల్కాజ్గిరి బి ఆర్ఎస్ శ్రేణులు ఆనంద్ బాగ్ లో ఘన స్వాగతం పలికారు. ఆనంద్ బాగ్ సినీ పోలీస్ వద్ద భారీ క్రేన్ సహాయంతో సాయంతో గజమాలను ఏర్పాటుచేసి అక్కడినుండి లక్ష్మీ సాయి గార్డెన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వేల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూరి రాజు, ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్,రాగిడి లక్ష్మారెడ్డి, జేఏసీ వెంకన్న,సూర్యనారాయణ రెడ్డి కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్,శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా కిషోర్,నాయకులు మేకల రాము యాదవ్, బద్దం పరశురాం రెడ్డి,జగదీష్ గౌడ్,మురుగేష్,చిన్న యాదవ్, బాబురావు,సతీష్, ఉపేందర్, ఖలీల్, శ్రీను, శ్రీధర్, శేఖర్,సుధాకర్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పార్టీలు కాంగ్రెస్ బిజెపి రెండు ఒకటే

- కేటీఆర్ సమక్షంలో బి ఆర్ఎస్ లో చేరిన హేమంత్ పటేల్



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** ఢిల్లీ పార్టీలు కాంగ్రెస్, బిజెపి రెండు ఒకటేనని తెలంగాణ రాష్ట్ర సంపద దోచి ఢిల్లీకి పంపడమే రేవంత్ రెడ్డికి తెలుసునని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం మల్కాజ్గిరి లక్ష్మీ సాయి గార్డెన్ లో జరిగిన బి ఆర్ఎస్ సమావేశంలో మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త, ప్రముఖ వ్యాపారవేత్త సాదినేని హేమంత్ పటేల్ తన అనుచరులు వంద మందితో కలసి కేటీఆర్ సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఢిల్లీ పార్టీల వలన రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని తెలంగాణ తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే కెసిఆర్ ప్రభుత్వం రావాలన్నారు. ఏడాదినరకాలంలోనే కాంగ్రెస్ అసలు స్వరూపం ప్రజలకు తెలిసిందని తప్పక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హామీలను నమ్మి అధికారం ఇచ్చిన గ్రామీణ ప్రాంత ప్రజలు ఇప్పుడు పశ్చాతాపడుతున్నారని తెలిపారు. యువత బి ఆర్ఎస్ వైపు మొగ్గు చూపడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమంగా గాలి సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన యువ నేత గాలి సైదిరెడ్డి తన పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవా కార్యక్రమంగా మార్చారు. గురు సాయి వెల్ఫేర్ అసోసియేషన్ అవంతిపురం వృద్ధాశ్రమంలో పండ్లు, స్వచ్ఛమైన భోజనాన్ని వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి సైదిరెడ్డి మాట్లాడుతూ, "సమాజంలో వృద్ధులు అనారోగ్యం, ఒంటరితనంతో బాధపడుతుంటే, వారికి అండగా ఉండడం ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతగా మారాలి" అని అన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు సైదిరెడ్డి సేవాభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి శేఖర్ రెడ్డి, సజ్జల రాజిరెడ్డి, రేవంత్ రెడ్డి, గాలి జానీ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, మాజీద్, శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# రజకులను బీసీ-ఏ నుంచి ఎస్సీ జాబితాలో చేర్చాలి ? నడిమింటి శ్రీ నివాస్

- గద్వాల్ జిల్లా నూతన అధ్యక్షులుగా సి.వెంకటేష్ నియామకం
- జిల్లాలోని రజకులకు అండగా ఉంటా - సి.వెంకటేష్




**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే రజకులకు (ధోభీ) ఒకే రిజర్వేషన్ ఉండాలి కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు తలెత్తుతాయని నడిమింటి శ్రీనివాస్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డు లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పులికల్ సి.నర్సిములు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సభకు జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న,ఎబిడియంఎస్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ,బీజేపీ పార్టీ 2018 మ్యానిఫెస్టో, యువ గళం పాదయాత్రలో చంద్రబాబు నాయుడు మాటలను, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత పలువురు ఎస్సీ రిజర్వేషన్ పై స్పందించిన వారివారి మాటలను నిలబెట్టుకోవాలని కోరారు. రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తూ ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనదైన రీతిలో పరిష్కరిస్తూ ప్రజానాయకుడిగా జోగులాంబ దేవాలయం మెంబర్ గా పనిచేసిన వడ్డెపల్లి మండలం బుడమర్సు గ్రామానికి చెందిన సి. వెంకటేష్ ను ఏకగ్రీవంగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాకలి రాజగోపాల్ , జిల్లా ఉపాధ్యక్షులుగా జమ్మన్న ను నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సి. వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని రజకులకు అండగా ఉంటానని అన్నారు. సభకు హాజరైన వారిలో ఎల్ఐసి దండు నిరంజన్, బి.బాలకృష్ణ,పి.లక్ష్మణ్ , సి.నగేష్, గోపాల్ , సురేష్, నర్సిములు, మద్దిలేటి, వెంకట్ రాముడు, పెద్ద నర్సింహులు, వెంకటేశ్వర్లు, రమేష్, రవి, రంగన్న తదితరులు పాల్గొన్నారు

# కొన్న్యాలలో ఘనంగా మట్టాల ఆదివారం



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** హత్నూర మండలం లోని కొన్న్యాల గ్రామంలో చిన్నలు, పెద్దలు క్రైస్తవా సంప్రదాయాలతో కజ్జురపు మట్టాలు పట్టుకొని జయం జయం హల్లెలూయ అంటు క్రీస్తును స్తుతిస్తూ పాటలు పాడుతూ గ్రామంలోని ప్రధానా విధుల్లో ఉరేగింపు నిర్వహించి క్రైస్తవ్యాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా చర్చి పాస్టర్ అమృతయ్య ఈవిదంగా మాట్లాడారు. మట్టల ఆదివారం అనేది క్రైస్తవులకు చాలా ప్రత్తేకమైన రోజు ఈ రోజున ఏసుక్రీస్తు ఎరుషాలేం నగరంలోకి ప్రవేశించినప్పుడు ప్రజలందరు ఆయనను కజ్జురపు మట్టాలు పట్టుకొని విజయ ధనులతో స్వాగతించారని అన్నారు. మట్టల ఆదివారం ఏసు క్రీస్తు సిలువ మరణం యొక్క చివరి వారం ఇది యేసు క్రీస్తు ప్రేమ త్యాగనికి గుర్తు ఆయన ప్రజల పాపాలను క్షమించి వారిని రక్షించడానికి తన ప్రాణాన్ని అర్పించాడు. ఇది పాపపు మరణాంపై విజయం అని క్రైస్తవుల ప్రగాడ నమ్మకం అని అన్నారు. ఈకార్యక్రమంలో చర్చి పాస్టరమ్మ ప్రేమిలమ్మ , స్త్రీలమైత్రి సెక్రెటరీ గందగల్ల గౌరమ్మ, పాలంచ దేవదాస్, బేగరి పద్మా రావు, కంది ప్రభు మరియు క్రైస్తవ సోదరి సోదరులు పాల్గొన్నారు.

## ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులు గా శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గా గిరిబాబు ల నియామకం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గౌనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహరించారు.



# అట్టడుగు వర్గాలకు చదువే ఆయుధం :అంబేద్కర్





**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** అతను పుట్టకుండా ఉండి ఉంటే ఈ మాట ఊహించడానికే కష్టం. జాతి మొత్తం ఎక్కువలు,తక్కువ లతోని నిండిపోయింది. బానిసత్వం అట్లానే ఉండిపోయేది. బడుగు, బలహీన వర్గాల బతుకులు మారకుండాపోయేవి. ఒక్క మాటలో చెప్పాలంటే మనుషులు మనుషుల్ల బ్రతికే అవకాశమే లేకుండాపోయేది. కుల, మత,భేదాలు లేని జాతి కోసం జీవితాంతం పోరాడిన గొప్పోడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చదువుకోవాలంటే కులం అడ్డమొచ్చింది. మంచినీరు త్రాగాలి అంటే జాతి అడ్డు పడ్డది. పనులు చేసే కాడ దండం పెట్టుడుకాడ, ఇది గది అని లేదు, అన్ని జాగల్లా అప్పట్లా తక్కువ కులపోళ్ళకు కులమే నరకం చూపించ్చేటిది. 1891 ఏప్రిల్ 14న తక్కువ కులంగా ముద్రపడిన మహర్ కులంలో పుట్టిననాడు అంబేద్కర్. మిగతా వాళ్ల లెక్కనే అంబేద్కర్ కూడా చిన్న వయసులోనే మస్తు బాధలు పడ్డాడు. అయితే అందరిలెక్క అంబేద్కర్ భేదిరిపొలే తన లెక్క ఎవరు బాధపడొద్దని, తక్కువ కులంలో పుట్టెటోళ్ళ భవిష్యత్ మంచిగా ఉండాలని ఆలోచించాడు. ముంబైలోని హెల్ఫిన్ స్టోన్ హైస్కూల్లో చదివినప్పుడు, కుల పిచ్చి ఎట్లుందో అంబేద్కర్ కి అర్థమైంది. అంటరాని కులంలో పుట్టినటువంటి అంబేద్కర్ ని క్లాస్ రూమ్ లోకి కూడా రానియ్యాలే, బయటనే ఉండి పాఠాలు విన్న అంబేద్కర్, చదువులో ఎప్పుడూ టాపర్ వచ్చేటోడు. 1907లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిండూ. 1912 లో ముంబై యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్లో డిగ్రీ పట్టా పొందినాడు. తర్వాత బరోడా రాజు సంస్థానంలా ఏడాదిపాటు గుమస్తా గిరి చేసిండు. అప్పుడు అంబేద్కర్ సత్తా ఏందో జనాలకు తెలిసొచ్చింది. అంబేద్కర్ మస్తు తెలివైన వాడని బరోడా రాజు గుర్తుపట్టి పై చదువుల కోసం అమెరికాకు పంపించిండు. గట్ల కొలంబియా యూనివర్సిటీలో పీజీ,పీహెచ్ డి పూర్తి చేసిండు అంబేద్కర్. తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరి చదువుకున్నాడు. 1921,1923 ల రెండు డాక్టరేట్లు పొందినాడు. అంబేద్కర్ కు నాలుగు పీహెచ్ డి డాక్టరేట్లు సంపాదించిన గొప్పవాడిగా అంబేద్కర్ పేరు సంపాదించుకున్నాడు. 1926 ల లాయర్ గా ప్రాక్టీస్ మొదలు పెట్టినాడు అంబేద్కర్. అప్పుడే అంటరానితనం మీద మొదటిసారి పిడికిలి బిగించిండూ. బహిష్కృత హితకారిణి సభ అనే సంస్థ ఏర్పాటు చేసి దళితుల అభ్యున్నతి కోసం కష్టపడింద్రూ. అట్టడుగు వర్గాలకు చదువే ఆయుధమని ప్రచారం చేసిండు అంబేద్కర్. అంటరాని కులస్తులుగా ముద్రపడిన వాళ్లందరినీ గుళ్లలోకి తీసుకుపోయిండూ. వాళ్ల మీద ఉన్న నిషేధాన్ని ఎదిరించి చెరువులల్లో మంచినీళ్లు త్రాగేటట్టు చేసిండూ. కులం జులుం మీద తిరగబడ్డాడు అంబేద్కర్. 1936 ల ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పెట్టి ముంబయి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి పోటీ చేసిండు అంబేద్కర్. ఆ తర్వాత ఒక రాజకీయ పార్టీలో చేరి దళితుల గొంతుక వినిపించాడు. తక్కువ కులం వాళ్ళకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పట్టుబట్టిండూ. దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిండూ అంబేద్కర్. అదే టైంలో దేశానికి దశ దిశ చూపేందుకు రాజ్యాంగ రచన బాధ్యతలు తీసుకున్నాడు.

**రాజ్యాంగం రాసిన కమిటీకి చైర్మన్‌గా పనిచేసిండు అంబేద్కర్.**

బడుగుల బతుకులు మార్చేందుకు ఉద్యోగాల్లో, చదువుల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చినాడు.భారత రాజ్యాంగం ఇంత మంచిగా ఉంది అంటే దానికి అంబేద్కర్ తెలివితేటలే కారణమని ఇప్పటికీ గొప్పగా చెప్పుకుంటారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ బౌద్ధమతం తీసుకున్నాడు అంబేద్కర్. బడుగులు, అనగా తొక్కిన వాళ్లందరి బ్రతుకులు మార్చేందుకు జీవితాంతం పోరాటం చేసిండు బాబాసాహెబ్ అంబేద్కర్.అదే సందర్భంలో తాను తీసుకువచ్చిన చైతన్యాన్ని వీలైనంత ముందుకు తీసుకు పొండి, చేతకాకపోతే అక్కడే వదిలేయండి అంతేగానీ వెనుకకు మాత్రం తీసుకోవద్దని అంబేద్కర్ చెప్పినాడు. (ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ): గుండమల్ల సతీష్ కుమార్ 94931 55522.

# హెచ్ఏఎల్ పరిశ్రమలో ఘనంగా ఓబీసీ కార్మిక సంఘం 30 వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా హెచ్ ఎఎల్ డైరెక్టర్ రామ్మోహన్ రావు**




**బాలానగర్, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తమ 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఆదివారం ఈ వేడుకలో సంఘీభావం, స్మృతి, సామాజిక న్యాయం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. సంఘం అధ్యక్షుడు రవి కుమార్ ముదిరాజ్ నాయకత్వంలో హెచ్ఏఎల్ కార్మాగారం నుండి వివిధ స్థాయిల్లోని ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హెచ్ఏఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. వేడుకల ముఖ్య అంశాలు మహాత్మా జ్యోతి రావు పూలేకు నివాళులు అర్పించడంతో ప్రారంభమయ్యాయి. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమ్మిళితత్వం పట్ల సంఘం యొక్క నిబద్ధతను ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అనంతరం, హెచ్ఏఎల్ కర్మాగారంలోని ఉద్యోగులు, అధికారులు, తాత్కాలిక సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, అప్రెంటిస్‌లందరికీ ఒక ఉత్సవ భోజనం ఏర్పాటు చేశారు. ఇది ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని, ఐక్యతా భావాన్ని పెంపొందించింది. ఈ సందర్భంగా రవి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ, హెచ్ఏఎల్ లో ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం, ప్రయోజనాలను ప్రోత్సహించడంలో సంఘం యొక్క మూడు దశాబ్దాల ప్రయాణాన్ని వివరించారు. తమ లక్ష్యాలను సాధించడంలో ఐక్యత, సామూహిక కృషి యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. సంఘం సభ్యులందరికీ, నిరంతర మద్దతు అందించిన హెచ్ఏఎల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలు సంఘం యొక్క సభ్యుల శ్రేయస్సు పట్ల హెచ్ఏఎల్ లో సామరస్యపూర్వకమైన, సమ్మిళితమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో దాని పాత్రను పునరుద్ఘాటించాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి మధుసూదన్, చలం, కె.వి. రవి కుమార్, శాంతి, భాగ్య, చిన్నయ్య ఇతరులు అధ్యక్షత వహించారు.

# ప్రైవేటు ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటాం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రైవేటు ఉద్యోగ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం కోసం గత 15 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ 2025 డైరీని అవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు, ప్రైవేటు టీచర్లు, ఐటి లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, మీకు ఏ చిన్న సమస్య ఎదురైన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, సంఘం ఐటి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్ గుప్తా, మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రైవేట్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి వై రమేష్, మున్సిపల్ కార్మికుల విభాగం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుష్ప మన్యం, నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంతరావు, అంబాల మహేష్ కుమార్ గౌడ్, విటల్ ముదిరాజ్, లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, ఆనందరావు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కాళ్లు మొక్కిన పార్టీ బిఆరెస్

- చెప్పులు విసిరినా అహంకారం తగ్గలేదు..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** డిల్లీ పార్టీ అయిన బిజెపి చెప్పులు మోసే పార్టీ బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.కెసిఆర్, కేటీఆర్ అహంకార ధోరణివల్లనే తెలంగాణాలో బిఆరెస్ పార్టీని ప్రజలు తొక్కిపెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిఆరెస్ పార్టీ రెండు ఒక్క తాను ముక్కలని కలిసి పోటీచేసి కేంద్రంలో, రాష్ట్రములో అధికారాన్ని కలిసి పంచుకున్నాయి కాబట్టి ఆరెండు పార్టీలు ఎవరిని ఎవరు విమర్శించుకున్న తప్పులేదని కానీ బిజెపిని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు.తెలంగాణాలోని 12 మంది ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో పాటు కెసిఆర్ కుటుంబ సభ్యులు ఢిల్లీ వెల్లి సోనియా గాంధీ కాళ్ళు మొక్కిన విషయం ఇంకా తెలంగాణా ప్రజలు మర్చిపోలేదని దుయ్యబట్టారు.కేటీఆర్ అహంకార ధోరణి కల్లిబొల్లి మాటలు మోసపూరిత వైఖరి నచ్చకనే నువ్ మంత్రి హోదాలో జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఒక సామాన్య రైతు చెప్పు విసిరిన సంగతి అరచిపోయావా కేటీఆర్ అంటూ ప్రశ్నించారు.చెప్పులు మోసే పార్టీ అని సంభోదించిన పార్టీయే కామారెడ్డిలో మీ అయ్యను నిజామాబాదులో మీ చెల్లిని ఓడించిన విషయం గుర్తుపెట్టుకో అని హితవు పలికారు. గతంలో ప్రభుత్వ భూములను బిఆరెస్ అమ్మితే ఇప్పుడు కాంగ్రెస్ అమ్ముతుందని భావితరాల నిరుపేదలకు నిలువ నీడ లేకుండా చేస్తున్న రెండు పార్టీలకు రానున్న మున్సిపాలిటీ, స్థానిక సంస్థలో ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి తెలంగాణా ప్రజలు సిద్ధంగా ఉన్నారు అనడానికి మొన్నటికి మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే ఉదాహరణ అని పేర్కొన్నారు.

## గౌరారం గ్రామంలో ఘనంగా కుస్తీ పోటీలు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గౌరారం గ్రామంలో ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు.కుస్తీ పోటీలను తిలకించడానికి చుట్టు పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి కుస్తీ పోటీలను ప్రారంభించారు.కొబ్బరికాయ నుండి ప్రారంభమైన కుస్తీ పోటీలు చివరి కుస్తీ పోటీలో గెలిచిన మల్ల యోధునికి రూ.3100 నగదును గ్రామ పెద్దలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు హనుమంత్ రావు,మాజీ సర్పంచ్ అనసూయ శంకర్,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## నేడు ధ్వజ స్తంభ 51 వ రోజు మండల పూజ కార్యక్రమం



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 14 వ తేదీన ధ్వజస్తంభ 51 వ రోజు మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి, శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 5 గంటలకు దేవతామూర్తుల అభిషేకాలు, అలంకరణ, హారతి, 7 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, నవగ్రహారాధన, మండపారాధన, 9 గంటలకు గణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, చండీ హోమం, బలి ప్రధానం, పూర్ణాహుతి, 11.30 గంటలకు శివ పార్వతుల కల్యాణం, ఒంటి గంటకు అన్న ప్రసాద వితరణ, 6.30 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామివారి మహా పడిపూజ, అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతోత పాటు ఈలపాటి శ్రీనివాసరాజు భజన బృందంతో ప్రత్యేక భజన ఉండనుందని తెలిపారు. అంతేకాకుండా శివపార్వతుల కల్యాణ మహోత్సవం, హోమంలో పాల్గొనాలనుకునే వారు రూ.2116 చెల్లించాలని సూచించారు.

## రాజ్యాంగాన్ని మార్పులు చెయ్యాలని అనుకోవడం అవివేకం

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్




**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్పల్లి నియోజకవర్గంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ మూలసూత్రాన్ని మార్చాలని అనుకోవడం అవివేకమన్నారు. లోక్ సభలో గాంధీజీ, అంబేద్కర్ గురించి అమిత్ షా మాటల తీరుపై ఆయన ఆగ్రహించారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలోకోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, విటల్ రెడ్డి, జమీర్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి, జమీర్, బర్కత్ అలీ, నరసింహ, మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ద

## విద్యార్థిని విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి విద్యార్థిని టీచర్ తన సొంత పిల్లల్లా భావించి విద్య నేర్పాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ ఫంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన సునీత మెగా స్కూలును రమేష్, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో మార్పులు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రతినిధులు సునీత, విజయలక్ష్మీ, శివ చౌదరి, నలినీకాంత్, గోవిందు, అస్లాం, ఫణి కుమార్, అశోక్, జ్యోతి, సంధ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయుక్తం

## మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందని మణికొండ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డిలు అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ ఆంధ్ర బ్యాంక్ సర్కిల్లో అరుణాచల శివ సేవ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో పాటు ప్రతి ఆదివారం రాగిజావ, అంబలి పంపిణీ చేయడం జరుగుతుంది అని సత్సంగ్ సభ్యులు తెలిపారు. అనంతరం అలాగే ప్రతి వారం మణికొండ నుండి ఒక ఏసీ బస్సు అరుణాచల యాత్ర బయలుదేరడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సత్సంగ్ ముందుకు రావడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ, భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి



రవి కాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సి బీరప్ప, రాజేష్, శ్రావణ్, విజయ్ రెడ్డి, మాల్యాద్రి నాయుడు,అరుణాచల శివ సేవ సత్సంగ్ సభ్యులు, బద్రీనాథ్, శ్రీహరి, మనోహర్, జగదీష్, లవ కుమార్, ధర్మారెడ్డి, శ్రావణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికండలో భాగంగా ప్రజల సమస్యల సేకరణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా ది ట్రయల్స్ గేటెడ్ కమ్యూనిటీ, పందెంవాగు పరిసర ప్రాంతంలో ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ దగ్గర నుంచి నెక్నాంపూర్ చెరువు వరకు పారుతున్న పందెంవాగు నుంచి వస్తున్న దుర్వాసనతో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వెంటనే అరికట్టడంతో పాటు గతంలో జీహెచ్ఎంసీ వారు తలపెట్టిన నాలాపై కాంక్రీట్ స్లాబ్‌ను నిర్మించాలని కోరారు. పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10లో ఉన్న సంగీత అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో పందెంవాగు పై ఒక చెక్ డ్యామ్ నిర్మించి మురుగు నీటిని షేక్‌పేట్ నాలాకు మళ్లించాలని, దానితో పాటు షేక్‌పేట్ నాలాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలన్నారు. ది ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ ఎదురుగనిర్మాణమైన రోడ్డుతో కూడిన బాక్స్ డ్రైన్ ప్రజల అవసరార్థం తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ప్రాంతంలో ఇటీవల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పడిన కారణంగా



తరచు ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నదని మణికొండ మున్సిపాలిటీ, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ ట్రాఫిక్ వారు సమన్వాయంతో సమస్యలకు అతి త్వరగా పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బుద్దోలు బాబు, భానుచందర్, రామసుబ్బారెడ్డి, సుమనళిని, చెరుకూరి బాలాజీ, శ్రీనివాస్‌చారి, రమణమూర్తి, తిరుపతి, గోపిసాగర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుంది

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్రమోదీ పాలన కొనసాగిస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి ఉత్సావలలో భాగంగా విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్సింగి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుల డాక్టర్ లక్ష్మణ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్‌జన్మించిన స్థలాన్ని, చదువుకున్న కేంద్రాన్ని రూ.900 కోట్లతో అభివద్ధి పరచాలని ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకున్నారు అన్నారు. దళితులను బీజే పీ హక్కున చేర్చుకోని దళిత సంక్షేమానికి అంకిత భావంతో పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తూ వచ్చారని ఆరోపించారు. ఆయన పార్లమెంటు అభ్యర్థిగా నిలబడితే కాంగ్రెస్ నేతలే అంబేద్కర్‌ను ఓడించారని పేర్కొన్నారు. అందువల్లే దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్, మహేశ్వరం ఇన్‌చార్జీ శ్రీరాములుయాదవ్, సీనియర్ నాయకులు ప్రేమ్‌రాజ్,



మల్లారెడ్డి, కొమురయ్య, వై.శ్రీధర్, మల్లేష్‌యాదవ్, బీరప్ప, నాగేష్, భిక్షపతియాదవ్, శివరాజ్, అడికె జనార్దన్, శేఖర్, మన్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఎం లో చేరిన యువకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ నుండి సిపిఎం లో చేరిన యువకులు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో యువకులు కాంగ్రెస్ నుండి సిపిఎం లో చేరడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మాజీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను లు మేడి మనోజ్ కు సిపిఎం కండువా కంపి సాధారంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడుతూ నికరమైనా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు, వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీకి చరిత్ర ఉందన్నారు, ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించి స్థానిక ప్రజాప్రతినిధులుగా ప్రజ శ్రేయస్సు కోరి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు. సిపిఎం సిద్ధాంతాలు నచ్చి నిజాయితీ గా ఉండే వారు సిపిఎం పార్టీ లోకి ఆహ్వానిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మాజీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, 1వ శాఖ కార్యదర్శి అరూరి దుర్గయ్య, 3వ శాఖ కార్యదర్శి సురకంటి మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శి ఆదెపు రమేష్,దేశబోయిన నర్సింహా మామిడి రాములు, అరూరి శంబయ్య, దేశబోయిన లింగస్వామి,చిరగొని లింగయ్య, ఎరుకొండ బసవయ్య, గోలి సాయి కిరణ్, సైదులు,గడ్డం నర్సిరెడ్డి, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ

## తీవ్ర గాయాలకు గురైన ఆసుపత్రిలో చికిత్స


**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ డివిజన్ ఖాజానగర్‌కు చెందిన సయ్యద్ బాబా(40) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మద్యం సేవిస్తున్న సమయంలో పక్కనే ఉన్న మరో ముగ్గురితో



మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో ముగ్గురు కలిసి సయ్యద్ బాబాపై దాడి చేశారు. ఈ ఘటనలో బాబాకు ముక్కు, చేతులు, శరీరంపై తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని గాయపడిన సయ్యద్ బాబాను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నిందితులు దాడి చేసి పారిపోయారని వారి కోసం గాలిస్తున్న పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎండాకాలంలోనూ రోజు విడిచి రోజు మంచినీరు


- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- సబితమ్మ కృషితోనే తీరిన మంచినీటి సమస్య : రజాక్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు శాశ్వతంగా మంచినీటి సమస్యను తీర్చాలనే మంచి సంకల్పంతో ప్రత్యేక నిధులతో మీర్పేట్ కార్పొరేషన్ లో పలు మంచినీటి ట్యాంకులు రిజర్వాయర్ల నిర్మాణంతో ఈ ప్రాంత వాసులకు వేసవి కాలంలోనూ రోజు విడిచి రోజు మంచినీరు సరఫరా అవుతుండడంతో ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపిన మీర్పేట్ కార్పొరేషన్ మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్. మీర్పేట్ కార్పొరేషన్ లో నంది హిల్స్లో 2000 కేఎల్ సామర్థ్యంతో, ప్రశాంతి హిల్స్ లో 1000 కే ఎల్ సామర్థ్యంతో, డిఎల్ఆర్ఎల్ కాలనీలో 90 కే ఎల్ సామర్థ్యంతో మంచినీటి ట్యాంకులు నిర్మించడంతో ఎండాకాలంలోనూ రోజు విడిచి రోజు మంచినీరు సరఫరా అవుతుందని దీనిపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రజల మనిషిగా ముందుచూపుతో మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి ఎంతో కృషి చేశారని నాడు ఎమ్మెల్యే చేసిన కృషితో నేడు ప్రజలు కుషి అవుతున్నారని నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తున్నందునే తెలంగాణలోనే బెస్ట్ మహిళ ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి మొదటి స్థానంలో నిలిచారని రజాక్ కొనియాడారు.

## గిరిధారి అవిఘ్నలో రక్తదాన శిభిరం

**గండిపేట్(క్రైం మిర్రర్):** తలసేమియాతో బాధపడుతున్న పిల్లల కోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గిరిధారి అవిఘ్న కమిటీ సభ్యులు జయసింహారెడ్డి, నికితాఅజ్వానీలు అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ కాలనీకి చెందిన మహేష్కుమార్ 16వ సారి రక్తదానం చేశారు. దీంతో ఆయనను అభినందించి సర్టిఫికెట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ జనరల్ సెక్రటరీ నరేందర్బాబు, అశోక్, రమీజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# జలవిహార్ లో మున్నూరు కాపు సింహగర్జన సన్నాక సమావేశ సభకు బయలుదేరిన మహిళలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** చలో జలవిహార్ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులను తక్కువ జనాభా శాతం గా ప్రభుత్వం సూచించినందున వచ్చే నెల మేలో జరగబోయే మున్నూరు కాపు సింహ గర్జన సభకు ఆదివారం జలవిహార్ లో సన్నాహక సభ ఉందని, మహిళలకు 33% రిజర్వేషన్ లో మున్నూరు కాపుల వాటా ఎంత, బీసీల వాటా ఎంత అనే నినాదంతో జై మున్నూరు కాపు, జై బీసీ అనుకుంటూ నినాదాలు తెలుపుతూ మున్నూరు కాపు మహిళాలోకం మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట నుండి జలవిహార్ కు మున్నూరు కాపు సింహగర్జన సన్నాక సమావేశ సభకు రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలు పర్వత సంధ్యారాణి పటేల్ ఆధ్వర్యంలో సుమారు నాలుగు బస్సులలో 200 మంది మహిళలు బయలుదేరారు. కార్యక్రమానికి ముందుండి నడిపిస్తున్న మున్నూరు కాపు మహిళా సోదరీమణులు, మున్నూరు కాపు సంఘం శేర్లింగంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కమటం శ్రీలతపటేల్,



శేర్లింగంపల్లి మున్నూరు కాపు మహిళా కో- కన్వీనర్ కొట్టే అరుణ పటేల్, వివేకానంద నగర్ మున్నూరు కాపు సంఘం ఇన్చార్జి పీలం మమతా పటేల్, కమటం పద్మ, సుజాత, పడాల మంజుల పటేల్, పిల్లి శ్వేతా పటేల్, సుంకరి నాగరాణి పటేల్, పడాల హారిక పటేల్, పర్వత నిఖిల, మానస పటేల్, పడాల ప్రియాంకా పటేల్ తదితరులు సమావేశానికి వెళ్లారు.

## రఘుమారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఎక్స్ అఫీషియో డైరెక్టర్ గా, పీ ఏ సి ఏస్ చైర్మన్ కోటాలో నియమితులైన వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ తరపున శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మా రెడ్డి కాటం సత్తయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి రాజు ,వట్టిపెల్లి మల్లేష్ ,అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్ ,బైకానీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చలానా రాసేందుకు ఆపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి నడుపుతున్న వ్యక్తి మృతి



**బాలానగర్, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్) :** ట్రాఫిక్ పోలీసులు చాలానా రాసేందుకు ఆపుతున్న ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తి తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి కింద పడడంతో పక్కనుండి వెళ్తున్న బస్సు తల పైన నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో జోషి బాబు వయస్సు 35 సంవత్సరాలు, రోడమేస్త్రీ నగర్, షాపూర్ నగర్ లో కార్పెంటర్ గా పనిచేస్తున్నాడు. పంజాగుట్టకు బైక్ మీద వెళు తుండగా ఐడిపిఎల్ టౌన్ షిప్ మెయిన్ గేట్ బాలానగర్ దగ్గరకు చేరుకున్నప్పుడు ట్రాఫిక్ పోలీసులు బైక్ ను తనిఖీ చేయడానికి ఆపారు. జోషిబాబు తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో మెదక్ డిపోలోని ఒక ఆర్టీసి బస్సు వెనుక టైర్ తలపై ఎక్కి ప్రమాదవశాత్తు మరో బైక్ ను ఢీకొట్టి రోడ్డుపై పడిపోయాడు. అతను అక్కడికక్కడే మరణించాడు. అతని సోదరుడు నాగ ఫనీంద్ర బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ కాస్టబుల్ (గోపా పిసి) పై ఐపిసి సెక్షన్ 304 ఎ కేసు నమోదు చేసామని తెలిపారు.

# విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గత ఫిబ్రవరి నెలలో 5 వ తరగతి కి నిర్వహించిన గురుకులం ప్రవేశ పరీక్షలో విపంచి ఫౌండేషన్ ద్వారా గుండ్రాంపల్లి,బోయగుబ్బ ,వెల్లంకి తుమ్మల గూడెం,బ్రాహ్మణ వెళ్ళెంల గ్రామాలలో నిరుపేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ మరియు ఉచిత ఆన్లైన్ కోచింగ్ 40 రోజులపాటు ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ ప్రవేశ పరీక్షలో 16 మంది విద్యార్థులు వివిధ గురుకులాలలో సీట్లు పొందడం జరిగింది ..ఈ సందర్భంగా గురుకులం లో సీట్లు పొందిన విద్యార్థులకు గుండ్రాంపల్లి లోని విపంచి ఫౌండేషన్ కార్యాలయం లో సీట్లు పొందిన విద్యార్థులకు డిక్షనరీలు ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు సరియయిన విద్యా వసతులు అందించే ప్రయత్నం లో బాగంగా



నిరుపేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని 40 రోజుల పాటు ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇవ్వడం ద్వారా 16 మంది విద్యార్థులు సీట్లు పొందడం సంతోశమని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమం లో నకిరేకంటి సతీశ్ ,పబ్బతి సిద్దార్థ ,టి. మానస ,సయ్యద్ అమీషా ,యం నిఖిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .